విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 18 మార్చి 2025 8 పేజీలు

కౌలు రైతులను ఆదుకోండి

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్

విశాలాంధ్ర-ఏలూరు/భీమవరం: కౌలు రైతులకు హామీలేని పంట రుణాలను అందజేసి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యలకు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి డేగా ప్రభాకర్ మాట్లా డుతూ కౌలు రైతుల రక్షణ కోసం సమగ్ర చట్టం చేయాలన్నారు. కౌలు రైతులకు సకాలంలో రుణాలు అందడం లేదని, అధిక వడ్డీలకు అప్పులు చేసి పంటలు పండించి సరైన మద్దతు ధర లేక ఆర్థికంగా నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వాస్తవ కౌలు దారులను గుర్తించి గుర్తింపు కార్డులు తక్షణం అందజేయాలని డిమాండ్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎటువంటి హామీ లేకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు, కౌలు రైతులకు, తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులకు తక్షణమే రూ.20 వేలు పెట్టుబడి సాయం ▶మిగతా 2లో..

ఏలూరులో

భీమవరంలో

అదుపులో డయేరియా కేసులు

- గోపాలపురం మండలంలో కలెక్టర్, ఎమ్మెల్యే పర్యటన
- వైద్య బృందాలతో ఇంటింటి సర్వే

విశాలాంధ్ర - గోపాలపురం : మండల పరిధిలో డయేరియా కేసులు అదుపులో ఉన్నాయని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్షేత్రస్థాయిలో తగిన వైద్య బృందాలను అందుబాటులో ఉంచి ఇంటింటి సర్వే చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ఎక్కువ ఎండ వేడి తదితర కారణాలతో గోపాలపురం మండల పరిధిలో పలు గ్రామాల్లో పలు చోట్ల డయేరియా ▶మిగతా 2లో..

సమర్ధవంతంగా ప్రాధాన్యత కార్యక్రమాలు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లా స్థాయిలో ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు తీరుపై కీలకమైన పురోగతి చొరవను పర్యవేక్షిస్తున్నామని జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజి శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు స్థానిక కలక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పురోగతి పై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పి డి.నరసింహ కిషోర్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ లతో కలిసి ప్రత్యేక అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన లక్ష్యాలను, ప్రాధాన్యత కార్యక్ర మాలు చేపట్టడంలో నిబద్ధత కలిగి ఉండాలన్నారు. ప్రజా పరిపాలన వ్యవస్థ నేపధ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి ఆరోపణలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీ, ప్రజా పంపిణీ వ్యవస్థ, హౌసింగ్, ధాన్యం సేకరణ - కొనుగోళు ,, రీ సర్వే, పాట్ హెూల్స్ , సంక్షేమ శాఖ పథకాలు అమలు, బ్యాంకు లింకేజ్, మైన్స్, పీజీఆర్ఎస్ , వ్యవసాయ అనుబంధ శాఖలు , పశు సంవర్ధక, మత్స్య శాఖ, పరిశ్రమలు, విద్యా శాఖ, పర్యటక, జిఎస్టీ, సేల్స్ ట్యాక్స్, ఎక్సైజ్ , రెవెన్యూ ఆదాయం పై సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన ప్రగతికి అనుగుణంగా లక్ష్యం సాధించని అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పి డి.నరసింహ కిషోర్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని కాపాడాలి

విశాలాంధ్ర -భీమవరం/ఏలూరు : అంపశయ్యపై ఉన్న చేనేత రంగాన్ని ఆదుకోవాలని, చేనేత కార్మికులకు 2000 కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించాలని చేతివృత్తుల సంఘం జిల్లా నాయకులు ఎం.సీతా రాం ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత రంగాన్ని ఆదు కోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత కార్మికులకు బడ్జెట్లో 200 కోట్ల రూపాయలు కేటాయిస్తే కూటమి ప్రభుత్వం 135 కోట్లు మాత్రమే కేటాయించిందని ఇది చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని, చేనేత వస్త్రాలపై జిఎస్టి తొలగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ▶మిగతా 2లో..

ఏలూరులో

భీమవరంలో

క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ వ్యాధి(కర్క రోగం) బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగు తున్నదని, క్యాన్సర్ రహిత నవ సమాజాన్ని నిర్మిద్దామని ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయం ఉపకులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్న శ్రీ అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కంట్రోల్ ఆఫ్ నిట్రోసామినేష్ ఇన్ ఫార్మస్యూటికల్స్ అండ్ అనలిటికల్ టెస్టింగ్' అనే అంశంపై డిపార్టు మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో అంతర్జా తీయ సెమినార్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు. సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ప్రసన్నశ్రీ తొలుత అమెరికాలోని సైజెన్ ఫార్మాసూటికల్స్ క్వాలిటీ అస్యూరెన్స్ డైరెక్టర్ డాక్టర్ విష్ణు మారిశెట్టి, నన్నయ వర్సిటీ కెమిస్ట్రీ అధిపతి ఆచార్య బి.జగన్మోహనరెడ్డి, మాలేషియా ఐఎస్టిఐ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టర్ వి.రవి, ఆంధ్ర యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎస్.పాల్ డగ్లస్, ఎన్ఐటి కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.విజయనిర్మలతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి సెమినార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రసన్న శ్రీ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రక్రియల ద్వారా ఉత్పత్తి అయ్యే క్యాన్సర్ వ్యాధికి కారణమైన నైట్రోసమైన్ (నైట్రోసో సమూహం కలిగిన కర్బన సమ్మేళనాలులను) నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు.ప్రపంచ జనాభా లో ఎక్కువ మంది క్యాన్సర్ అనే కోలుకోలేని ▶మిగతా 2లో..

ఉద్యోగ నియామకాలు చేపట్టండి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-ఏలూరు: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలైన ఇవ్వండి లేదా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అయిన అమలు చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది.అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికలకు ముందు ప్రగల్బాలు పలికి 9 మాసాలు కావస్తున్నా మొదటి సంతకం డీ.ఎస్.సి ఫైల్ పై పెట్టినప్పటికీ ఒక్క ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేయలేదని అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా తాత్సారం చేస్తూ నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదని, తక్షణం ఎన్నికల వాగ్దానం ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో అనేక ఖాళీలు ఉన్నాయని, విశ్వవిద్యాలయాల్లో ▶మిగతా 2లో..

పది పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల హడావుడి

విశాలాంధ్ర-లింగపాలెం: భవిష్యత్తుపై ఆశలు... పడిన కష్టానికి ఫలితం పొందుతామనే ఆశ... విద్యార్థి దశలోని మొదటి మెట్టును అధిగమించాలనే లక్ష్యం...అమ్మ నాన్నలు తమపై పెట్టుకున్న ఆశలను నిలబెట్టాలనే పట్టుదలతో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రాలలోకి అడుగుపెట్టారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులను తల్లిదండ్రులు దేవాలయాలకు, చర్చిలకు, మసీదులకు తీసుకువెళ్లి పూజలు, ప్రార్థనలు చేయించి పరీక్ష కేంద్రాలకు వెంటబెట్టుకు వెళ్లారు. మొదటిరోజు పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో ఒంకిత టెన్షను కనిపించినా దీన్ని అధిగమించి పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లారు. పదవ తరగతి పరీక్షలు లింగపాలెం మండలంలో ప్రశాంతంగా మొదలయ్యాయి. విద్యార్థులకు అసౌకర్యం లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.పరీక్ష కేంద్రాలకు అనుకున్న సమయం కంటే ముందుగానే విద్యార్థులు హాజరయ్యారు. లింగపాలెం మండలంలో ఏర్పాటు చేసిన ధర్మాజీగూడెం ఉన్నత పాఠశాల,హెూలీ ట్రినిటీ,సింగగుడెం, రంగాపురం ఉన్నత పాఠశాలల్లో 633 మంది పరీక్షలు రాశారు.

యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి. యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ టర్మ్ కోర్స్ క్రింద హెల్పర్ ఎలక్ట్రిషియన్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదోతరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఈ నెల 22 చివరి తేదీ. వివరాలకు:9493482414 నెంబర్ ను సంప్రదించవచ్చన్నారు.

చేపట్టండి (1వ పేజీ తరువాయి)

ఖాళీలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నారని, కానీ వాటి భర్తీకి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న యువత ఉద్యోగాలు భర్తీ ఎప్పుడు జరుగుతుందా అని ఎదురుచూస్తున్నారని ఉద్యోగాలు భర్తీ చేసేంతవరకు నిరుద్యోగ భృతి అయినా ఇవ్వాలని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనెంట్ కమిటీ మెంబర్ కురెళ్ళ వరప్రసాద్ మాట్లాడుతూ ఏలూరు పట్టణంలో జూట్ మిల్ మూత పడిందని, కొత్తూరు జూట్ మిల్ను ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, చింతలపూడి ప్రాంతంలో ఉన్న బొగ్గు నిల్వలను వెలికి తీసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు భజంత్రీ శ్రీనివాస్, ఉప్పులూరి హేమ శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్, కోశాధికారి ఎం. క్రాంతికుమార్, ఏఐవైఎఫ్ నాయకులు కంభం ప్రసన్నకుమార్, దాసరి కిషోర్, విజయ శేఖర్, పిట్టా చందు, వై.ప్రసాద్, తొర్లపాటి అంబేద్కర్, ముల్లగిరి నాని, బాబు, తదితరులు పాల్గొన్నారు.

డయేరియా కేసులు (1వ పేజీ తరువాయి)

బారిన పడి చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు 25 మంది చికిత్స పొందగా 20 మందిని డిశ్చార్జ్ చేశామన్నారు. సోమవారం కొత్తగా నాలుగు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 9 మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. అనుమానాస్పద దయారియా కేసులను గుర్తించేందుకు ఇంటింటి సర్వేను చేపడుతున్నట్లు తెలిపారు. దయేరియా ప్రబలడానికి కారణాలను తెలుసుకోవడం జరుగుతుందని వారి రక్త నమూనాను, స్టూల్ నమూనా లని ల్యాబ్ లకు పంపి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ వైద్య బృందాలు ఇంటింటి సర్వే చేపట్టి దయేరియా తీవ్రతను అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో వాటర్ ట్యాంకులు స్టోరేజ్ ప్రాంతాలను క్లోరినేషన్ చేశామని, మరో దఫా క్లోరినేషన్ చేయనున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచామన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని అంచనావేశామన్నారు. మండల పరిధిలోని గోపాలపురం , పెద్దగూడెం, ఉప్పల గూడెం , పెద్దాపురం, వేళ చింతలగూడెం, చిట్యాల, అన్నదేవరపేట గ్రామాలలో ఈ దయేరియా కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, డి ఎమ్ హెచ్ వో డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎన్పి పద్మశ్రీ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ బీవీ గిరి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి. శాంతామణి, ఇతర వైద్య ఆరోగ్య, రెవెన్యూ, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మిద్దాం (1వ పేజీ తరువాయి)

వ్యాధితో బాధపడుతున్నారన్నారు, జీవనశైలి,ఆహారం, పొగాకు వాడకం,మద్యపానం వంటి అనేక కారణాలు ఉన్నప్పటికీ, మరొక ముఖ్యమైన కారణం కలుషితమైన మందుల వాడకం అని గుర్తు చేశారు. నైట్రోసమైన్ల వంటి కొన్ని విషపూరిత మలినాలు ఆందోళన కలిగించేవిగా నిరూపించబడ్డా యన్నారు. క్యాన్సర్‌కు దారితీసే డిఎన్ఏని మారుస్తుందని చెప్పారు.నేడు ఫార్మాస్యూటికల్ ప్రపంచం రోగి ఆరోగ్యాన్ని కాపాడే నైట్రోసమైన్ ఫ్రీ మెడిసిన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా అక్కడ నియంత్రణలను ఏర్పాటు చేయడానికి బమింగ్ టాపిక్‌పై పని చేస్తోందన్నారు. మందుల వాడకం లోపం కారణంగా తన స్నేహితురాలి ఇంట జరిగిన మరణాన్ని ప్రస్తావిస్తూ,మందుల వాడకంలో నియంత్రణ ఉండాలని కోరారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన అమెరికా లోని సైజెన్ ఫార్మాసూటికల్స్ క్వాలిటీ అస్యూరెన్స్ డైరెక్టర్ డాక్టర్.విష్ణు మారిశెట్టి మాట్లాడుతూ కార్సినో జెనిక్ పొటెన్సీ క్యాలిక్యులేషన్స్ మరియు రిస్క్ మిటిగేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ నైట్రోసమైన్స్ ఇన్ ఫార్మలేషన్ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు. మరో అతిథిగా హాజరైన నన్నయ వర్సిటీ కెమిస్ట్రీ ఆచార్య బి.జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ నైట్రోసమైన్స్ పరిచయం మరియు వివిధ రకాల ఔషదాలలో ఈ నైట్రోసమైన్స్ ఉండే అవకాశాలను సవివరంగా వివరించారు. అమెరికా లోని కెమ్ టెక్స్ లాబొరేటరీస్ సైంటిస్ట్ డాక్టర్ నరేష్ కటారి మాట్లాడుతూ నైట్రోసమైన్స్ ఫార్మేషన్ అండ్ ఎనలిటికల్ టెస్టింగ్ అనే అంశంపై అమెరికా నుండి ఆన్లైన్ ద్వారా ఉపన్యసించారు. మలేషియా ఐఎస్టిఐ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టర్.వి.రవి మాట్లాడుతూ నైట్రోసమైన్ కంట్రోల్స్ ఇన్ డ్రగ్ సింథసిస్ అనే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. నన్నయ వర్సిటీ, గీతం వర్సిటీ నుండి పెర్సిన్ ఎల్కర్ సంస్థల నుండి 12 మంది అభ్యర్థులు పోస్టర్ ప్రెజెంటేషన్ చేశారు. ఆంధ్ర యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎస్.పాల్ డగ్లస్, ఎన్.ఐ.టి. కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమరేందర్ రెడ్డి పోస్టర్ ప్రెజెంటేషన్ కు జడ్జీలుగా వ్యవహరించారు.చక్కని సెమినార్ ను నిర్వహించిన నిర్వాహకులను ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల అభినందించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ ఆచార్య బి.జగన్మోహన్ రెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.కె.దీప్తి, అధ్యాపకులు డా.ఎస్. రామకృష్ణ, డా.సిహెచ్.మురళీ కృష్ణ, డా.సిహెచ్. వెంకట పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

కాపాడాలి (1వ పేజీ తరువాయి)

ఇప్పటికైనా బడ్జెట్లో సవరించి 2009 కోట్ల రూపాయలు కేటాయించాలని లేనిపక్షంలో చేనేత కార్మికులు, నేత వర్గాలు ఆందోళన దిగుతామని ఆయన హెచ్చరించారు. చేనేత కార్మిక సంఘాలకు ఏడు సంవత్సరాలుగా ఎన్నికలు జరగలేదని తాత్కాలికంగా ఆప్కో చైర్మన్‌లను నియమించి ఆరు నెలలకు ఒకసారి రెన్యువల్ చేస్తూ కాలం గడుపుతున్నారని సీతారాం ప్రసాద్ విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వై.వి.ఆనంద్, చాంద్ బాషా, కర్రి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో చేనేత రంగానికి రూ.2 వేలకోట్లు కేటాయించాలి

రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి జిల్లాకలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఏపీ. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడుపు కన్నయ్య మాట్లాడుతూ చేనేత వస్త్రాలపై మరియు జరీ, పట్టు రసాయనపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.చేనేతకు కేటాయించిన 11 రకాల వస్త్రాలను చేనేత మగ్గాలపై నే తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులు కేటాయిస్తున్న డ్రెస్ కోడ్ లకు చేనేత వస్త్రాలనే ఉపయోగించాలని ఆయన కోరారు.చేనేత సొసైటీలకు బకాయి పడ్డ రూ.172 కోట్లను ప్రభుత్వమే చెల్లించాలని, చేనేత సొసైటీలకు ప్రజాస్వామ్య పరిధిలో ఎన్నికలు నిర్వహించాలని కన్నయ్య డిమాండ్ చేశారు.నేతన్న నేస్తం పథకాన్ని మగ్గాలు ఉన్నవారికి మగ్గాలపై పనిచేసేవారికి ఉప వృత్తులకు వారికి ఇవ్వాలని ఆయన కోరారు. చేనేత మగ్గం ఉన్న వారికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం అందించాలని, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు డేగా ప్రభాకర్ , మన్నవ కృష్ణ చైతన్య, ఆర్. లక్ష్మణ్ రావు చేనేత కార్మికుల నాయకులు బి. రామకృష్ణ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోండి (1వ పేజీ తరువాయి)

అందించాలని, పంటలకు ప్రభుత్వమే నేరుగా భీమా ప్రీమియంను చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ మాట్లాడుతూ కౌలు రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ అనంతరం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, కూచిపూడి నాగేశ్వరరావు, తక్కెళ్ళపాటి ప్రసాద్,కారం దారయ్య, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కౌలు చట్టాన్ని తేవాలి

విశాలాంధ్ర-భీమవరం : కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం నూతన సమగ్రమైన కౌలు చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు తాటిపాముల రాంబాబు, ఏ.పి.రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కౌలు రైతుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర రావుకు మీకోసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కౌలు రైతులకు ఏ పథకాలు అందడంలేదని, వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం సాగుతుందని, ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టంలో నిబంధనలు సులభతరం చేసి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీలో కౌలు రైతులను నమోదు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం 2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద కౌలు రైతులకు తక్షణమే రూ.20 వేలు పెట్టుబడి సాయం అందించాలని, పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వాలే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, ప్రజా నాట్య మండలి నాయకులు ఖాన్ భాషా, కౌలు రైతులు సంఘం నాయకులు వంకా అప్పారావు, కర్రి సూరిబాబు, పెద్ద సంఖ్యలో కౌలు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి అల్పాహార విందుకు హాజరైన ఎంపీ మహేష్

విశాలాంధ్ర -ఏలూరు : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు సహచర పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులతో కలిసి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పరిచయ కార్యక్రమంలో ఎంపీ మహేష్ కుమార్ రాష్ట్రపతి ముర్ముకు నమస్కరించారు. అనంతరం అల్పాహార విందులో ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. సహచర ఎంపీలతో కలిసి మహేష్ కుమార్ గ్రూప్ ఫోటో దిగారు.

సైన్స్ ఫెయిర్‌లో నజీరాకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: జన విజ్ఞాన వేదిక, ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, శోభనాపురం నకు చెందిన 8వ తరగతి విద్యార్థిని షేక్ నజీరా చేసిన ప్రయోగం డక్వీడ్ మొక్కను నీటిలో పెంచడం వలన నీటిని శుద్ధి చేయనుంది. ఏలూరు జిల్లా స్థాయిలో రెండవ బహుమతి సాధించింది. ఆ విద్యార్థినికి మార్గదర్శకత్వం అందించిన సైన్స్ ఉపాధ్యాయిని జి. సుధారాణిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. యామిని కృష్ణప్రియ, ఉపాధ్యాయులు ,పాఠశాల యాజమాన్య కమిటీ అభినందించారు.

పదవ తరగతి పరీక్షకు 21 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - పాలకోడేరు : సోమవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు మొదటి పరీక్ష అయిన తెలుగు పేపర్ కు పాలకోడేరు మండల వ్యాప్తంగా 21 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి పెనుమత్స వెంకట శివ నాగరాజు తెలిపారు. మొత్తం 604 మంది విద్యార్థులకు గాను 583 మంది విద్యార్థులు హాజరయ్యారని, పాఠశాలల వారీగా గొల్లల కోడేరు ఉన్నత పాఠశాలలో నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని, పాలకోడేరు ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు గైర్హాజయ్యారని, శృంగ వృక్షం ఉన్నత పాఠశాలలో నలుగురు గైర్హాజరయ్యారని, మోగల్లు ఉన్నత పాఠశాలలో పదిమంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఒక ప్రకటనలో తెలియజేశారు.

విద్యార్థులకు మంచినీటి సరఫరా

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు, కొయ్యలగూడెం మానవతా సంస్థ అధ్యక్షుడు మాటూరు సుధీర్ ఆధ్వర్యంలో చల్లటి మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరీక్ష రాసే సమయంలో విద్యార్థులకు దాహం తీర్చడానికి పరీక్షలు జరిగే అన్ని రోజులలో మంచినీటిని మానవతా సంస్థ ద్వారా సరఫరా చేస్తామని సుధీర్ పేర్కొన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి సాయి కృష్ణ, నక్క బాబి, నిడదవోలు రామారావు, రాజ్ కుమార్, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు,వి ఎస్ ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను నియమించాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: పోలవరం నియోజకవర్గంలో ఏజెన్సీ ముఖ ద్వారమైన కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను నియమించాలని, గిరిజన గ్రామాలలో ప్రజలకు మంచి వైద్యం ప్రభుత్వం ద్వారా అందజేయాలని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాలలో సోమవారం ఈ అంశాన్ని ఎమ్మెల్యే బాలరాజు ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తారు. పోలవరం

నియోజకవర్గం గిరిజన మండలాలైన బుట్టాయిగూడెం, టీ నర్సాపురం, కొయ్యలగూడెం మండలాల్లో సరైన ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడంతో పేద ప్రజలంతా ఎటు తోచని స్థితిలో, వైద్యం చేయించుకోలేక కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని, గత వైసిపి ప్రభుత్వం లో కొయ్యలగూడెం పట్టణంలో దశాబ్దాల కాలం నాటి నుంచి ఉన్న 30 పడకల ఆసుపత్రిని ఆరు పడకల ఆసుపత్రిగా చేసిందని, సిబ్బంది కూడా లేక రోగులకు వైద్యం అందించలేక , జంగారెడ్డిగూడెం, ఏలూరు, రాజమండ్రి, గుంటూరు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు, బుట్టాయిగూడెంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణంలో నిలిచిపోయిందని ప్రభుత్వానికి గుర్తు చేశారు. గిరిజన గ్రామాలలో నివసించే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా నిపుణులైన వైద్యులను నియమించాలని బాలరాజు ప్రభుత్వాన్ని కోరారు.

డివిజన్లో 30 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర- నూజివీడు :సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో తొలి రోజు తెలుగు పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగింది. నూజివీడు డివిజన్ పరిధిలోని మండలాల్లో 30 సెంటర్లలో పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. తొలిరోజు తెలుగు పరీక్షకు డివిజన్ స్థాయిలో 5449 మంది విద్యార్థులకు గాను 5298 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 151 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

గణపవరం పబ్లిక్ హెల్త్ నర్స్‌గా సత్యవతి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు పబ్లిక్ హెల్త్ నర్స్ గా (పీహెచ్ఎన్) సిహెచ్.వి.సత్యవతి సోమవారం చేరినట్టు వైద్యాధికారి డాక్టర్ పల్లికొండ కిరణ్మయి తెలిపారు. ఆమె ఇప్పటి వరకు కొనితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టీ పర్పస్ హెల్త్ సూపర్వైజర్ (ఫిమేల్) గా పని చేసి పదోన్నతి పై గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా

సత్యవతి మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు ఇచ్చిన టార్గెట్లను 100% ప్రగతిని సాధించే దిశగా అందరితో కలిసి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు, హెచ్చి సిహెచ్ పద్మజ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గణపవరం: కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందినట్లు గణపవరం ఎస్ఐ ఎ. మణికుమార్ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గణపవరం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన చనుమూరి నాగేశ్వరరావు (53) శనివారం రాత్రి సరిపల్లి గ్రామంలోని వినాయకుడు గుడి వద్ద రోడ్డు పక్కగా నడుచుకుంటూ వెళుచుండగా

ఏపీ 40 సి ఎఫ్ 4040 నంబరు గల కారు నడుపు వ్యక్తి, సదరు కారును నిర్లక్ష్యంగా, అతివేగంగా, నడుపుతూ నాగేశ్వర రావును ఢీకొట్టగా రక్తగాయాలై చనిపోయినట్లు తెలిపారు. మృతి చెందిన నాగేశ్వరరావు కుమారుడైన చనుమూరి పృథ్వి ఫిర్యాదు పై గణపవరం ఎస్ఐ మణి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పి-4 పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: జీరో పావర్టీ పి-4 గోడపత్రికను సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర - 2047 లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పి-4 విధానం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు.

పి4 విధానంలో ప్రభుత్వం, దాతలు,ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటి అభివృద్ధి, ప్రతి గ్రామానికి ప్రగతి కల్పనకు సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి టాప్ 10 శాతం తెలుగు ప్రవాసులను, అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినట్లు చెప్పారు. ఇందుకోసం ఈనెల 25వ తేదీలోపు వెబ్ సైట్లో ప్రజలు తమ విలువైన అభిప్రాయాలు తెలుపవచ్చు న్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సిపిఓ వాసుదేవరావు, ఆర్డీవో అచ్యుత అంబరీష్, డీఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, ఎస్.ఓ జె. రాజశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లింగపాలెం కుర్రోడు సినిమా హీరో అయ్యాడు

తొలిసారి హీరో అయిన తరుణ్ సాయి విశాలాంధ్రతో ముచ్చట్లు

విశాలాంధ్ర-లింగపాలెం: సినిమా యాక్టర్లు అంటే పల్లెల్లో,గ్రామీణ ప్రాంతాలలో క్రేజ్. అటువంటిది లింగ పాలెంకు చెందిన తరుణ్ సాయి హీరోగా సినిమాలో నటిస్తున్నాడు. ఈ ప్రాంత ప్రజలు ఎవరు ఊహించిన విధంగా తరుణ్ సాయి హీరో అయ్యాడు. ఎం. శ్రీనివాసరావు, కుమారి దంపతుల పెద్ద కుమారునికి హీరో అవకాశం వచ్చింది. ఈయన హీరోగా నటించిన పెళ్లిరోజు సినిమా దాదాపు పూర్తయ్యింది. ఏప్రిల్‌లో విడుదల చేయటానికి సిద్ధమవుతున్నారు. లింగపాలెంకు చెందిన కుర్రాడిని హీరోగా తీసుకొని సినిమా చేయటాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తు న్నారు. ఈ సందర్భంగా తరుణ్ సాయి విశాలాంధ్రతో తన అనుభవాలను పంచు కున్నారు. సినిమాలంటే ఇష్టం ఉన్నతాను సినిమాలో నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదని ఇది తన అదృష్టమని అన్నారు. గేట్ ద్వారా ఎంటెక్ చదివిన తాను వ్యాపార రంగంలో స్థిరపడాలని భావించానని, సినీ నిర్మాత, రాజకీయ నాయకులు,ప్రముఖ వ్యాపారవేత్త అంబికా కృష్ణ ఫిలిం ఛైర్మన్ గా ఉన్న సమయంలో అనుకోకుండా కలిశానని, ఆయనను కలవటం తన అదృష్టమని తెలిపారు. తన పర్సనాలిటీని పరిశీలించిన అంబికా కృష్ణ సినిమాలో నటించాలని ప్రోత్సహించారని పేర్కొన్నారు. వల్లభనేని సురేష్ చౌదరి దర్శకత్వంలో పెళ్లిరోజు సినిమాలో హీరోగా నటించేందుకు అంబికా కృష్ణ ద్వారా అవకాశం వచ్చిందని తరుణ్ తెలిపారు. భార్యాభర్తల మధ్య ప్రేమను రాగాలు దూరమవ్వటం, కుటుంబ సభ్యు లలో అనుబంధాలు కరువవటాన్ని ఇతి వృత్తంగా తీసుకొని పెళ్లిరోజు సినిమా తీసినట్టు తెలిపారు. ఈసినిమాలో నటిస్తుండగానే అమరావతిలో అందమైన ప్రేమ కథ చిత్రానికి హీరోగా ఎంపిక చేశారని తెలిపారు. తాను ఈ స్థాయికి రావటానికి అంబికా కృష్ణ ఇచ్చిన ప్రోత్సాహమేనని జీవితాంతం ఆయనకు రుణ పడి ఉంటానని తరుణ్ సాయి పేర్కొన్నారు.

మే 7 నుండి ట్రిబుల్ ఐటీ వేసవి సెలవులు

విశాలాంధ్ర -నూజివీడు :రాజీవ్ గాంధీ విజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ప్రాంగణాలకు 2024-25 విద్యాసంవత్సరానికి వేసవి సెలవులను ప్రకటించింది. మే 7 నుండి వేసవి సెలవులు ప్రారంభమై తిరిగి జూన్ 30న క్లాసులు ప్రారంభం కానున్నాయని ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.ప్రస్తుత పియుసి మొదటి సంవత్సర విద్యార్థులకు మే 17వ తేదీతో విద్యా సంవత్సరం ముగుస్తుందని, పియుసి రెండవ సంవత్సర విద్యార్థులకు మే 4వ తారీఖుతో పరీక్షలు పూర్తవుతున్నప్పటికీ 7వ తారీఖు వరకు జరిగే ఇంజినీరింగ్ బ్రాంచ్ ఓరియెంటేషన్ తర్వాత మాత్రమే సెలవులకు వెళ్తారన్నారు. ఈ ఓరియెంటేషన్ కొరకు హాజరయ్యే విద్యార్థులకు వందశాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని, బ్రాంచి ఓరియెంటేషనుకు హాజరుకాని విద్యార్థులను వెబ్ ఆధారిత బ్రాంచి ఎంపిక కొరకు అనుమతించరన్నారు. ఇంజనీరింగ్ మొదటి, మూడవ సంవత్సర విద్యార్థులకు మే 8 నుంచి, రెండవ సంవత్సర విద్యార్థులకు మే 3 నుంచి వేసవి సెలవులు ప్రకటించారు. నాలుగవ సంవత్సర విద్యార్థులు తమ ప్రాజెక్ట్ వర్క్ పూర్తిచేసిన తర్వాత ఆగేజీలతో క్యాంపస్ వదిలి వెళ్లాలని ప్రకటనలో పేర్కొన్నారు. ఇంతకుముందు సెమిస్టర్లలో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు వేసవి సెలవుల్లో రెమిడియల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం నుంచి ప్రయోగాత్మకంగా పీయూసీ రెండవ సంవత్సరంలోకి, ఇంజనీరింగ్ రెండవ, మూడవ సంవత్సరంలోకి ప్రవేశించే విద్యార్థులకు వేసవి సెలవులలో ఆన్‌లైన్ సమ్మర్ స్కూల్ నిర్వహించాలని నిర్ణయించారు. సమ్మర్ స్కూల్ ఏర్పాటు విధి విధానాలను త్వరలో విడుదల చేయనున్నట్లు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ మరియు నూజివీడ్ క్యాంపస్ డైరెక్టర్ ప్రొ.అమరేంద్ర కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

అర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధవహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డాక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, సంయుక్తంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తీసుకోవాలన్నారు. "స్వర్ణాంధ్ర- స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా గత శనివారం ముఖ్యమంత్రి తణుకు పర్యటన కార్యక్రమాన్ని అధికారులు అందరూ ఎంతో కష్టపడి పనిచేసి విజయవంతం చేశారన్నారు. అక్టోబర్, 2 తర్వాత ముఖ్యమంత్రి జిల్లాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తారని ఈ లోపు గానే పశ్చిమ గోదావరి జిల్లాను అత్యంత పరిశుభ్రత జిల్లాగా సిద్ధం చేసేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.

టెన్త్ పరీక్షలకు 91.60 శాతం హాజరు

డీఈవో వెంకట లక్ష్మమ్మ

విశాలాంధ్ర-ఏలూరు : ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు సోమవారం జిల్లా వ్యాప్తంగా 91.60 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు. 25,179 మందికి 23,064 మంది తెలుగు పరీక్షకు హాజరు కాగా2115 మంది గైర్హాజరయ్యారని డీఈవో తెలిపారు.ఫ్లయింగ్ స్క్వాడ్లు 54 పరీక్ష కేంద్రాలు,జిల్లా కలెక్టర్ ఒకటి,జిల్లా స్థాయి అబ్జర్వర్ 9,డీఈవో 6, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ నాలుగు కలిపి మొత్తం 74 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని డీఈఓ పేర్కొన్నారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

హోంగార్డుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో పనిచేస్తూ వివిధ అనారోగ్య, ఇతర కారణాలతో మృతి చెందిన హోంగార్డు కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. సోమవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో హోంగార్డు కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామక పత్రాలను ఎస్పీ అందజేశారు. హోంగార్డు సేలం దుర్గాప్రసాద్ సతీమణి సేలం దుర్గకు, హోంగార్డ్ పెదపాటి సత్యనారాయణ భార్య పి.అనితకు, హోంగార్డ్ వివిఎం.కిషోర్ బాబు కుమారుడు నిఖిల్ సాయికుమార్ లకు హోంగార్డ్ నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీస్ యంత్రాంగం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన రాయితీలను అందజేసినట్లు చెప్పారు. నూతనంగా నియామక పత్రాలను పొందిన వారు ప్రజలకు మరింత సేవలందించి విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పవన్ కుమార్, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపేట వేయండి : ఏఎస్పీ ఆదేశం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో

ఏఎస్పి సూర్య చంద్రరావు ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పోలీసు శాఖ ఉన్నతాధికారులకు స్వేచ్ఛగా తెలియజేయడానికి ఈ వేదిక ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ఫిర్యాదులపై వేగంగా విచారణ జరిపి, చట్టపరంగా న్యాయం అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 54 ఫిర్యాదులు అందగా వాటి గురించి ఏఎస్పీ స్వయంగా ఫిర్యాదిదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీలు, పోలీసు విచారణకు సంబంధించిన సమస్యలు మొదలైనవి వచ్చాయి. ఈ పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఏలూరు శ్రీ సత్య సాయి సేవా సంస్థ సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు.

ప్రశాంతంగా మొదటిరోజు పది పరీక్షలు

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటిరోజు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి టి. రామ్మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 179విద్యార్థులకు

నలుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా175 మంది హాజరయ్యారు. బొర్రంపాలెం బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం226 మంది విద్యార్థులకు 13 మంది గైర్హాజరయ్యారు. 213 మంది హాజరయ్యారు. అప్పలరాజుగుడెం గురుకుల పాఠశాలలో 75 మందికి నూరుశాతం హాజరయ్యారని మండలంలో మొత్తం 480 విద్యార్థులకు గాను 17మంది గైర్హాజరు కాగా 463 మంది హాజరయ్యారని 96.45 శాతం నమోదైనట్లు ఆయన తెలిపారు. టి నరసాపురం ఎస్ ఐ ఎం జయబాబు టి నరసాపురం, బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగే పబ్లిక్ పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

చింతలపూడి స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర-చింతలపూడి: సోమవారం నాడు మచిలీపట్నంలో జరిగిన ఆల్ ఇండియా కరాటే చాంపియన్షిప్‌లో చింతలపూడి స్పోర్ట్స్ కరాటే అకాడమీ కి చెందిన విద్యార్థులు 5 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ మరియు 4 బ్రాంజ్ మెడల్స్

సాధించారని, బెస్ట్ విన్నర్స్ ట్రోఫీ గెలిచారని కోచ్ పి. సుమన్ రాజు తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు జమాల్, జై సూర్య, సంహిత, కంసినాబ్ గోల్డ్ మెడల్స్‌టీ మోహిత్, ధీరజ్ సిల్వర్ మెడల్స్‌టీ శ్రీవల్లి, శ్రీరామ్, లలిత్, రేవన్ బ్రాంజ్ మెడల్స్ సాధించడం అభినందనీయం అని తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు.

నేరాల నియంత్రణకు డ్రోన్ వ్యవస్థ దోహదం

ఎస్పీ కిషోర్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో నేరాల నియంత్రణకు డ్రోన్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. జిల్లాలోని ద్వారకా తిరుమల మండలం పి.కన్నపురం గ్రామంలోని సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ యాజమాన్యం అందజేసిన రూ.1.57 లక్షల విలువ కలిగిన డ్రోన్‌ను సోమవారం మేనేజర్ జీవీవీ సత్యనారాయణ, బాట్లింగ్ యూనిట్ (కోకకోలా) క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్ ఎన్.శ్రీనువాసులు కలిసి ఎస్పీ శివ కిషోర్‌కు అందజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజ లకు మెరుగైన సేవలను అందించేందుకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తున్న నేపథ్యంలో కోకో కోల బాటిలింగ్ యూనిట్ యాజమాన్యం సౌజన్యంతో డ్రోన్‌ను జిల్లా పోలీస్ యంత్రాంగానికి అందజేసినట్లు సత్యనారాయణ చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అహర్నిశలు సేవలందిస్తుండగా, ప్రభుత్వ సహకారంతో పాటు ప్రజల మద్దతు కూడా లభించడం

ఎంతో ప్రోత్సాహకరమైన అంశం అని పేర్కొన్నారు.

డ్రోన్ ను పోలీస్ శాఖకు అందజేయడానికి కృషి చేసిన ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ విల్సన్, ద్వారకా తిరుమల ఎస్ఐ సుదీర్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ డ్రోన్ ఆధునిక ట్రాఫిక్ పర్యవేక్షణ, గస్తీ, అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని, భద్రతా చర్యలను మరింత సమర్థంగా అమలు చేయడానికి సహాయపడుతుందని ఎస్పీ చెప్పారు.

నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

విశాలాంధ్ర - పాలకోడేరు : పాలకోడేరు మండలం మోగల్లు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కె. సుజాత 2021- 22 సంవత్సరానికి సంబంధించి పంచాయతీ నిధుల నుండి వర్క్ నిమిత్తం 27,45,609 రూపాయలు, ఖర్చుల నిమిత్తం 14,03,953 రూపాయలు మొత్తం 41,49,562 రూపాయలు తన సొంత ఖాతా అయిన సిఎఫ్ఎంఎస్ 1008209337 అకౌంట్ నెంబర్ 39293760229 కి జమ వేసుకుని స్వాహా చేశారని సోమవారం భీమవరం కలెక్టరేట్లో జరిగిన మీకోసం లో గ్రామానికి చెందిన జాలి సునీత, కోళాల ప్రకాష్, ఐదో వార్డ్ మెంబర్ పి. వెంకటరాజు, పి.వెంకటరావు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ట్యాంక్ వాచర్ గా పనిచేస్తున్న గంగరాజుకి ఇవ్వవలసిన బిల్లు అతనికి సొంత అకౌంట్ ఉన్నప్పటికీ అతని ఎకౌంటు కి కాకుండా కార్యదర్శిగా పనిచేస్తున్న సుజాత ఎకౌంట్కి వేసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో ఊర మంచినీటి చెరువు మూడు ఎకరాలు విడగొట్టడానికి, పశువుల చెరువుకు రెండు వైపులా నిర్మాణం కొరకు, పంచాయతీలో చేసిన వివిధ వర్కులకు బోర్డు మీటింగ్ అజెండాలో అంచనా వేసి మొత్తం ఖాళీగా ఉంచి ఆ వర్కులకు అంచనా విలువ ముందుగా బోర్డు సభ్యులకు తెలియజేయకుండా కార్యదర్శి ఖాతాలో జమ వేసుకున్నట్లు వివరించారు. మంచినీటి చెరువులో ఒకే సంవత్సరంలో నాలుగు సార్లు చేపలు వేసినట్లు చూపించి నిధులు పక్కదారి పట్టించినట్లు తెలిపారు. పైన తెలుపబడిన విషయాలను పరిగణలోకి తీసుకొని పంచాయతీ కార్యదర్శి సుజాతపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పది పరీక్షల్లో లోటుపాట్లు ఉంటే సహించం : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: పదవ తరగతి పరీక్షల నిర్వహణను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తిచేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.సోమవారం నుంచి ప్రారంభమైన పదోతరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం పట్టణంలోని శ్రీ చింతలపాటి బాపి రాజు స్మారకోత్సవ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.

తొలుత తరగతి గదులను పరిశీలించి, జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో వెలుతురుకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు వ్రాసేటప్పుడు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని, అప్పుడే పరీక్షలు బాగా రాయ గలుగుతారని సూచించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన త్రాగు నీరు, ఇతర వసతులను పరిశీలించారు. వైద్యశిబిరాన్ని సందర్శిం చారు. అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 128 పరీక్షా కేంద్రాలలో 24,393 మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు నేటి నుండి హాజరు అవుతున్నారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెం.08816-297200 కు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు కాల్ చేయవచ్చని తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సందర్భంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, డిపార్ట్మెంట్ అధికారి ఐ.వి.ఆర్ మోహన్ రావు, చీఫ్ సూపరింటెండెంట్ జె.సీతారామ మూర్తి, సంబంధిత అధికారులు ఉన్నారు.

పని కోసం వచ్చి ప్రాణాలు పోగొట్టుకున్నాడు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్ : బ్రతుకు తెరువు కై వచ్చి ఊరు గాని ఊర్లో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల వివరాలప్రకారం గుంటూరు జిల్లా మాచవరం మండలం కొత్త పాలెంకు చెందిన మర్రి సీతయ్య (49) బంటా కూలీ. సోమవారం ఉదయం తాను ప్రయాణం చేస్తున్న ఆటో నుండి జారి పడి అక్కడి కక్కడే దుర్మరణం

పాలయ్యాడు. వర్జీనియా పొగాకు బంటా కూలీగా పనికి వచ్చిన సీతయ్య జంగారెడ్డిగూడెం నుంచి తాడువాయి వెళ్లేందుకు ఆటో ఎక్కాడు. మండలంలోని మాతన్నగూడెం గ్రామం జల్లేరు వాగు వద్ద కింద పడి ప్రాణాలు కోల్పోయినట్టు పోలీసులు తెలిపారు. అతనికి భార్య మరియమ్మ, కుమారుడు, కుమార్తె వున్నారు. ఎస్ ఐ ఎన్.కె జబీర్ ప్రమాద స్థలాన్ని సందర్శించారు. వి ఆర్ ఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్ట్ మార్టమ్ అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలిపారు.

ఆర్టీసీ ప్రయాణీకుల ఇక్కట్లు తీరవా? అధికారుల తీరు మారదా?

- ఆగాల్సిన చోట బస్సులు ఆగక ప్రయాణీకులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు
- ఎన్ని విజ్ఞాపనలు చేసినా సమస్య తీరదు... అధికారుల తీరు మారని వైనం
- నేడు మండల సమావేశంలో ఈ సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర- ఉంగుటూరు : ప్రజా ప్రయోజనాల రీత్యా ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్తంగా రోజూ వేలాది బస్సులను తిప్పుతోంది. ఏలూరు జిల్లా మండల కేంద్రం, నియోజకవర్గ కేంద్రమైన ఉంగుటూరు బస్టాండ్ (తాడేపల్లిగూడెం వైపు వెళ్లే) లో బస్సులు ఆగటం లేదు. దానితో ఆ బస్టాండు నిరుపయోగంగా మారింది. బస్టాండ్ దాటిన తర్వాత బస్సులు ఆపుతున్నారు. అక్కడ కూర్చోవడానికి ప్రయాణికులకు ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు, వానకు

గురవుతున్నారు. నిత్యం వందలాదిమంది ప్రయాణికులు, విద్యార్థులు తాడేపల్లిగూడెం, తణుకు తదితర గ్రామాలు వెళు తూ ఉంటారు. బస్టాండ్ వద్ద బస్సులు ఆగకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉంగుటూరు బ స్టాండ్ ఇక్కట్లపై గతంలో అనేకసార్లు ప్రజా ప్రతినిధులు, ప్రజలు తాడేపల్లి గూడెం ఆర్టీసీ డిపో మేనేజర్, ఇతర అధికారులకు మొర పెట్టుకున్నారు. ఇప్పుడు జిల్లా మారడంతో వారి స్పందన పూర్తిగా కరువైంది. ఏలూరు జిల్లాలో ఉంగుటూరు ఉంది. బస్టాండ్లో బస్సులు ఆగటం లేదని ఉంగుటూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అనేకసార్లు ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశం చర్చకు వచ్చినప్పుడు వెంటనే పరిష్కరిస్తాం అని హాజరైన అధికారులు చెబుతారే తప్ప ఏ మాత్రం ఈ సమస్యని పరిష్కరించడం లేదని ప్రయాణీకులు వాపోతున్నారు. తాడేపల్లిగూడెం వైపు వెళ్లే బస్టాండ్లో బస్సులు ఆపడం లేదు. ఈ సమస్య సుమారు 5 సంవత్సరాల పైనుంచి ఉంది. మంగళవారం జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆర్టీసీ అధికారులతో చర్చించి, అన్ని జిల్లాల ఆర్టీసీ డిపోలో బస్సులు బస్టాండ్ వద్ద బస్సులు ఆపాలని సమావేశంలో విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు

బండారు సింధు మధుబాబు. సర్పంచి ఉంగుటూరు

తాడేపల్లిగూడెం వైపు వెళ్లే బస్టాండ్ లో బస్సులు ఆపాలని అనేకసార్లు మండల సమావేశంలో ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని ఉంగుటూరు గ్రామ సర్పంచ్ బండారు సింధు మధు బాబు తెలిపారు. ఆర్టీసీ వారి స్పందన అసలు లేదని, మండల సమావేశంలో దీనిపై చర్చ జరగాలని సర్పంచ్ డిమాండ్ చేస్తున్నారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

విశాలాంధ్ర - సీతానగరం: ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు. మండలంలో వెద్దుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 160కి 160, రఘుదేవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180కి 180, సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 113కి 111, చినకొండేపూడి సూర్యచంద్ర ప్రయివేటు ఉన్నత పాఠశాలలో 149కి 144 విద్యార్థులు తెలుగు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 602కి ఏడుగురు విద్యార్దులు పరీక్షకు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి స్వామి నాయక్ తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో ఎటువంటి అవంచనీయ ఘటనలు చోటు చేసుకోలేదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - అనపర్తి : బిక్కవోలు మండలం ఊలపల్లిలో 32 అడుగుల ఎత్తున ఏర్పాటు చేసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోతుల ప్రసాద్‌రెడ్డి (బుజ్జి), అనసూరి రాంబాబు, నరాల రాంబాబు, తొండాపు కాశీ విశ్వనాథ్ రెడ్డి, మల్లంపూడి రాంబాబు, కర్రి నర్సిరెడ్డి, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నటుడు జోగి నాయుడు నర్సరీ సందర్శన

విశాలాంధ్ర - కడియం : వెండితెర, బుల్లితెర నటుడు జోగి నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సాయంత్రం శ్రీ సత్య దేవా నర్సరీ (పుల్లా చంటియ్య) సందర్శించారు. వారికి సత్యదేవ నర్సరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లా పెద్ద సత్యనారాయణ ఆగ్లోనెమ మిల్క్ వైట్ మొక్కతో స్వాగతం పలికారు. నర్సరీలో ఇండోర్ మొక్కలలోని రకాల గురించి, ముఖ్యంగా క్యాట్ ఐ ప్లాంట్, ఎర్ర చిత్రమాల, కనంగా కీర్కి, నల్లమల అడవిలో ఉండే దేవధార్ మొక్కల గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెద్దింటి రామబ్రహ్మం, జయశ్రీ, విజయగోపాల్, మెర్లకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాపినీడు 115వ జయంతి

విశాలాంధ్ర -కొవ్వూరు : కులం మతం జాతి వర్గం బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ విద్యా ప్రదాతగా ఆపద్బాంధవుడుగా ప్రజలందరి మన్ననలను పొందిన మహనీయుడు స్వర్గీయ అల్లూరి బాపినీడు అని కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి హరిచరణ్ అన్నారు. స్వర్గీయ అల్లూరి బాపినీడు 115వ జయంతి సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు పుంతలో ముసలమ్మ గుడి వద్ద ఉన్నటువంటి అల్లూరి బాపునీడు విగ్రహం వద్ద సోమవారం అవంతి ఫీడ్స్, ఆఫ్ ఫ్యాక్టరీస్ ఏబీఎన్ కాలేజ్ సిబ్బంది పట్టణ ప్రముఖులు కలిసి అల్లూరి బాపినీడు 115 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాపినీడు విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిమి హరి చరణ్,అనపర్తి గోపాలకృష్ణ, మొహంతి, వీ.వై.రామచంద్రం, ఎ.జి.ఎం. వి. అమ్మిరాజ్ చౌదరి పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వహిస్తే అవార్డులు : షబానా

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : బాధ్యతతో విధులు నిర్వహిస్తే ఆర్టీసీ సంస్థ అందించే అవార్డులు అవే వరిస్తాయని రాజమహేంద్రవరం ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షబానా అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నందు ఉన్నతమైన సేవలందించిన పలువురు ఆర్టీసీ ఉద్యోగులకి ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ సోమవారం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా ఇటీవలే ప్రత్యేక బస్సు సర్వీసులు ద్వారా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కుంభమేళాకు ప్రతేక బస్సులు బుక్ చేసిన డ్రైవర్ ఏవి.రావు, కుంభమేళాకు ప్రయాణికులను క్షేమంగా తీసుకువెళ్లి తీసుకువచ్చిన వచ్చిన డ్రైవర్లను సత్కరించారు.అలాగే డిపోలో అత్యధిక కే.ఎం.పి.ఎల్ తెచ్చిన ముగ్గురు డ్రైవర్లకు, అత్యధిక ఈ.పీ.కే తెచ్చిన నలుగురు కండక్టర్లకు, ఇద్దరు డ్రైవర్లు, కండక్టర్లైన ఎన్ ఆర్ బాబు, ఎం.అబ్బులు, పీఎల్. రావు, కె.వెంకన్న, ఆర్ బీ.పి.రెడ్డి ఎం.విష్ణు, పి ఎస్ వాసు, జే.ఏడుకొండలు, ఎం ఎస్ వాసు, జి ఎస్ వి ప్రసాద్,వి ఎస్ రావు లను అదే విధంగా ఉన్నత ప్రతిభ కనబరిచిన గ్యారేజీ సిబ్బంది ఇద్దరికీ డి.ఎం షబానా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులు అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.అజయ్ బాబు , అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్. నాగ లక్ష్మి, బస్ స్టేషన్ మానేజర్ ఏఎస్ఎన్ మూర్తి,ఆర్టీసీ ట్రాఫిక్, గ్యారేజీ, సెక్యూరిటీ సిబ్బంది మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలపై చర్చ

విశాలాంధ్ర -పెరవలి : పెరవలి డిస్ట్రిబ్యూటర్ పరిధిలోని అన్ని నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షుల సమావేశం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బూరుగుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం పెరవలిలో నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో పెరవలి డిస్ట్రిబ్యూటర్ పరిధిలోని నీటి వినియోగం, వ్యవసాయ నీటి సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు మరియు ఇతర సంబంధిత అంశాలపై సమగ్రంగా చర్చించారు. అన్ని సంఘాల అధ్యక్షులు తమ సూచనలు, సలహాలు తెలియజేసి, సమస్యల పరిష్కారానికి సహకారం అందించారు. పెరవలి లాక్ కాంపౌండ్ పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటాలని నిర్ణయం తీసుకున్నారు. అవసరమైన ప్రాంతాల్లో గోడలు నిర్మించడం, మరమ్మత్తుల పనులు చేపట్టాలని నిర్ణయించారు. వివిధ సమస్యలపై చర్చ జరిపి, తగిన పరిష్కారాలు అమలుచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసరాపురం వెంకట నారాయణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ బాల మురళీ కృష్ణ పెరవలి సంఘ అధ్యక్షులు గుణ్ణం పట్టాభి రామ్, తణుకు సంఘ అధ్యక్షుడు నందిన వెంకటేశ్వరరావు, వేమవరం అధ్యక్షుడు నల్ల బాస్కరరావు, పేకేరు అధ్యక్షుడు నల్ల సురేంద్ర, ఖండవల్లి సంఘ అధ్యక్షుడు అడ్డగాళ్ల శ్రీరామ మూర్తి తదితరులు హాజరయ్యారు.

ఘనంగా సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలోని బస్టాండ్ సమీపంలో కొత్తపేట రామాలయంలో నూతన సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రతిష్ట పూజల్లో రుడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో సీతా రాములకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ పూజల్లో ఆలయ కమిటీ నాయకులు గ్రామానికి చెందిన నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో ఇబ్బందులు లేనట్లే : ఎంపీడీవో

విశాలాంధ్ర - సీతానగరం: ఇక పై పెన్షన్ పంపిణీలో ఇబ్బందులు లేనట్లే అని ఎంపిడిఓ ఎమ్ భారతి అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సచివాలయం సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయల సిబ్బందికి 250 వేలిముద్ర పరికరాలు కొత్తవి వచ్చాయని వీటిని త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పరికరాల వల్ల ఇకపై గ్రామాల్లో పెన్షన్ పంపిణీ సమయంలో ఎటువంటి ఇబ్బందులూ ఉండవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను సాధ్యమైన త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

టెన్త్ పరీక్షకు 665 మంది

విశాలాంధ్ర -తాళ్లపూడి : తాళ్లపూడి మండలంలో 10వ తరగతి పరీక్షల్లో 665 మంది హాజరయ్యారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. తాళ్లపూడి మండలంలో 4 పరీక్షా కేంద్రలు ఏర్పాటు చేయగా తాళ్లపూడి జెడ్పి.ఎచ్ స్కూల్, వేగేశ్వరరపురం గవర్నమెంట్ హైస్కూల్ లలో ఒక్కొక్కటి, మలకపల్లి జెడ్పిఎచ్ స్కూల్లో 2 కేంద్రాలు ఏర్పాటు చేశారు. రూట్ ఆఫీసర్ గా సి.ఎచ్ నెహ్రూజి, వ్యవహరించారు. అధికారులు పేర్కొన్నట్లుగా విద్యార్థులంతా ఒక గంట ముందే పరీక్షా కేంద్రాలకు వచ్చారు. తమ హాల్‌టికెట్ రూమ్ నెంబర్లు తనిఖీ చేసుకోవటం తో కేంద్రాల ప్రాంగణం అంతా సందడి నెలకొంది. ముందుగానే పోలీస్‌లు విద్యార్థులందరిని లైన్లో ఉంచి తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని సీతానగరం గ్రామంలో దేవి ఫిషరీష్ ఆ గ్రామానికి అందించిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు పిల్టర్ వాటర్ ప్లాంట్ అందించిన ఆ యాజన్యానికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో దేవి ఫిషరీష్ ఆకాష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, టీడీపి నాయకులు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, అడపా భరత్, కన్నబాబు, దేవరపల్లి మూర్తి, బొద్దిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి శివ, సీతా నగరం గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక బాలాజీ జ్యువెలర్స్ వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో ప్రతి సంవత్సరం బాటసారులకు, ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభించడంతో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, కంచర్ల సత్యనారాయణ, బోండా వీరసత్య, దారా శ్రీనివాస్, బద్ది సురేష్, వాసవి, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు 3 పరీక్ష కేంద్రాలలో 600 మంది విద్యార్థులకు సోమవారం ఉదయం పెన్నులు, స్కేలు, రొట్టెలు, లస్సీ మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకుడు ఉప్పులూరి రామారావు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు దేవరపల్లిలో జిల్లా పరిషత్ హై స్కూల్ భాష్యం స్కూలు శ్రీ చైతన్య స్కూలులో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయటానికి వెళ్లే ముందు ఆయా పాఠశాలల మెయిన్ గేటుకు వెళ్లే దారిలో వారికి అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

శ్రీ సత్యదేవా నర్సరీని డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ సందర్శన

విశాలాంధ్ర - కడియం : సంఘీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ సోమవారం కడియం మండలం కడియపులంకలో శ్రీసత్యదేవా నర్సరీ (పుల్లా వీర వెంకట్రావు) సందర్శించారు. సత్యదేవా నర్సరీ అధినేత మేనేజింగ్ డైరెక్టర్, ఐఎన్ఏ మాజీ కార్యదర్శి పుల్ల వీర వెంకట్రావు ఆయన ను స్పైడర్ లిల్లీ (మలేషియా) అనే కొత్త మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. ఈసందర్భంగా డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ భారతదేశం లోనే అత్యంత గుర్తింపు పొందిన నర్సరీ అయిన సత్యదేవ నర్సరీని సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లా శ్రీకాంత్, పి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణ బయట ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో సోమవారం చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఎంపీపీ చలగళ్ళ పద్మనాభుడు (దొరబాబు) చలివేంద్రం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నాతి బుజ్జి మాట్లాడుతూ వేసవి కాలం వల్ల ఎండలు క్రమంగా పెరుగు తుండటంతో వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు, నేషనల్ హైవే పై ప్రయాణించే ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమ వారం చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో కార్యాలయ ఏఓ కె చంద్రరావు, ఎంఈఓ నాయక్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలు

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం మండలంలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల కు సంబంధించి మొత్తం 1184 మంది విద్యార్థులకి సంబంధించి ఏడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు సోమవారం ప్రారంభమైయ్యాయి. దీనిలో భాగంగా మండల కేంద్రమైన రాజానగరంలోని జడ్పీ హై స్కూల్ నందు 260 మంది విద్యార్థులకు సంబంధించి జిల్లా ప్రజా పరిషత్తు పాఠశాల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని 1184 మంది విద్యార్థులకు సంబంధించి ఏడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని మండల విద్యాశాఖ అధికారులు ఎం.రామన్న దొర,గుబ్బల జ్యోతి ప్రసాద్ అన్నారు.1184 మందికి ఐదుగురు విద్యార్థులు గైహాజరు కాగా 1179 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు. ఏడు పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు. త్రాగునీరు, హెల్త్ డెస్క్ తదితర సదుపాయాలు కల్పించామన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతివారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మిబీ సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసరావులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలు మూలలా నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికా రులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పింఛన్లు, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం- 404 అర్జీలు అందాయి. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్య క్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర - ఆలమూరు : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా మొదలయ్యాయి. ఆలమూరు మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ 1 అప్పాజీ తెలిపారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన మొత్తం 684 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 682 మంది హాజరయ్యారన్నారు. పరీక్షా పత్రాలను పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు తరలించి, పరీక్ష పూర్తయిన అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేసేంతవరకు పోలీస్ సిబ్బంది ఎస్కార్ట్ సౌకర్యం కల్పించారు.

జగ్గంపేట మండలంలో..

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలో మొదటిరోజు టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా ఎమ్ఈఓ స్వామి తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల, కాట్రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జరిగిన పరీక్షలకు 1127 మంది హాజరు కావాల్సిన ఉండగా, 1118 మంది హాజరయ్యారన్నారు. 9 మంది గైర్హాజరు అయ్యారన్నారు.

టీడీపీ వర్గాల మధ్య మట్టి దుమారం

విశాలాంధ్ర-తాళ్లపూడి : తాళ్లపూడి మండలం లో మట్టి రవాణా విషయం టీడీపీలోని రెండు వర్గాల మధ్య వివాదంగా మారింది. తమ అనుమతి లేకుండా మట్టి రవాణా జరగకూడదు అన్న నిబంధన స్థానిక అధికారుల కంటే ముందు అధికార పార్టీ నాయకుల్లోని ఒక వర్గం ఆంక్షలు విధించడం విశేషం. స్వంత పనికైనా అమ్మ వారి గుడి కైనా సుంకం చెల్లిచాల్సిందే ఇది శాసనం. అనే తీరు తాళ్లపూడి మండలంలో మట్టి రవాణా చేసే నాయక గణం అమలు చేస్తున్నారని గజ్జరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కాకర్ల వంశీ ఆగ్రహం వ్యక్తం చేసారు. తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయాన్ని తాత్కాలిక మరమ్మత్తులు కోసం నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యం లో ఆలయ ప్రాంగణం మట్టి తో నింపాల్సి వచ్చింది. స్థానిక తెలుగు దేశం నాయకులు కాకర్ల వంశీ ఒక మట్టి లారీ ని నియమించారు. జిల్లా కలెక్టర్ మట్టి తవ్వకం మైనింగ్ పరిధిలోకి వస్తుందని ప్రకటించినప్పటి నుండి మట్టి రవాణా కఠిన తరం గా మారింది. తాళ్లపూడి మండలంలో అధికారుల కంటే నాయకులే తమ అనుమతి లేని లారీ లను నిలిపి వేస్తున్నారని, ఒక్కొక్క లారీ కి మట్టికి ఎక్కడ తవ్వుకున్నా 700 చొప్పున సుంకం చెల్లించాలన్నది ఇక్కడ నిర్దయంగా మారిందని అన్నారు. అనుమతి కూడా కొంత మంది లారీలకు మాత్రమే లభిస్తుందని, గత ప్రభుత్వంలో పనులు లేక లారీలు మిషన్లు అమ్మేసుకుంటే, ఈ ప్రభుత్వంలో రికమండేషన్ లేక లారీలు నిలిచి పోతున్నాయని లారీ డ్రైవర్లు సైతం వాపోతున్నారు. ఇటీవల ఒక లారీ ని సుంకం చెల్లించ లేదన్న కారణంగా నిలిపి వేయటం తో మండల టీడీపీ లో ఒక వర్గ గుర్రు మంటోంది. దీనితో మట్టి మీద అధికారం అధికారులదా, ఒక వర్గం నాయకులదా అని ప్రశ్నిస్తున్నారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఐదు పరీక్ష కేంద్రాలలో 1004 మంది విద్యార్థులు హాజరైన పరీక్షలు రాసినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం తిరుమల దాసి, కె ఆర్ ఎస్ వివి అప్పారావులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు తెలుగులో ఐదు పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు. మొత్తం 1035 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 1 0 0 4 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు దేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో 177 మంది శ్రీ చైతన్య స్కూల్లో 192 మంది భాష్యం స్కూల్లో 179 మంది దేవరపల్లి మండలం ఎర్నగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్లో 247 మంది చిన్నాయగూడెంజిల్లా పరిషత్ హై స్కూల్లో 204 మంది పరీక్షలు రాసినట్లు ఎంఈఓలు తెలిపారు. దేవరపల్లి ఎర్నగూడెం చిన్నాయగూడెం లోకల పరీక్షా కేంద్రాలను దేవరపల్లి ఇన్చార్జి తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు సందర్శించారు.

విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్ ప్రసన్నను సోమవారం దేవరపల్లి బిహెచ్ఎస్ ఆర్ అండ్ విఎల్ఎం డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు కరస్పాండెంట్ గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రసన్న మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఉత్తమ విద్య అందించాలని ప్రసన్న సూచించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సువర్ణ రాజు ప్రిన్సిపాల్ బి డి ఎన్ కుమారులు కళాశాలలో స్టాఫ్ వివరాలు మౌలిక సదుపాయాలు కల్పన తదితర విషయాలను వైస్ ఛాన్సలర్ ప్రసన్నదృష్టికి తెచ్చారు కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ప్రసన్న తెలిపారు. దేవరపల్లి బిహెచ్ఎస్ ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాలను సందర్శించాలని సువర్ణ రాజు బీడీఎన్ కుమార్ కోరగా వై ఛాన్సలర్ ప్రసన్న అంగీకరించారు.

పది పరీక్షలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలంలో మొదటి రోజు సోమవారం గండేపల్లి, మల్లేపల్లి, తాళ్లూరు మూడు సెంటర్లలో పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు ఎంఈఓ నాయక్ తెలిపారు. మొత్తం 495 మంది విద్యార్థులు గాను 488 మంది విద్యార్థులు హాజరయ్యారు. 07 మంది విద్యార్థులు గైర్హాజరు. మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మరియు మండల విద్యాశాఖ అధికారి కెహెచ్ నాయక్ సందర్శించారు.

ఎస్పీ ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర - కాకినాడ : 71 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలపారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవల సిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాల లోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదు లుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు వీజీబీ భాస్కరరావు అదనపు ఎస్పీ (పరిపాలన) పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షకు 715 మంది హాజరు

విశాలాంధ్ర - రాజోలు : మండలం వ్యాప్తంగా సోమవారం మొదటి రోజు 10వ తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎంఈఓ నల్లి మనోహరం తెలిపారు. మండలం వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 5 కేంద్రాల్లో 720 మంది విద్యార్థులకు 715 మంది హాజర య్యారన్నారు. ఐదుగురు గైర్హాజ రైనట్లు తెలిపారు. రాజోలు బాలుర హైస్కూల్లో ఒకరు, కడలి హైస్కూ ల్లో ముగ్గురు, పొన్నమండ హైస్కూ ల్లో ఒకరు పరీక్షకు హాజరు కాలే దని తెలిపారు. శివకోడు రాజోలు గర్ల్స్ హైస్కూల్లో పూర్తిస్థాయిలో హాజరయ్యారని ఆయన తెలిపారు.

కళాశాల కమిటీ రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీని వెంటనే రద్దు చేసి ఆ కమిటీ ఆర్థిక కార్యకలాపాలపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై వారి ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నల్లిమిల్లి సురేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. 25 ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న భవనంలో కళాశాలను కొనసాగిస్తున్నప్పటికీ అభివృద్ధి పనులు జరగలేదన్నారు.ఇన్ని సంవత్సరాలుగా కాలేజీ స్థలం ప్రయివేటు వ్యక్తుల చేతిలో ఆక్రమణలకు గురైనప్పటికీ కమిటీ సభ్యులు స్పందించలేదన్నారు. కళాశాల ఆర్థిక లావాదేవీలలో అవకతవకలు జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. విద్యార్థుల తరపున కమిటీ వారు ఫీజులు కట్టడం, కళాశాలలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు చెప్తారన్నారు. వాటి అన్నింటికీ కమిటీ పేరుతో ఏదైనా బ్యాంక్ అకౌంట్ నిర్వహిస్తున్నారా? ఉంటే లెక్కలు చూపించాల్సిందిగా కోరారు. అదేవిధంగా రూ.9 కోట్లు కాలేజీ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించినట్లు కమిటీ వారు 2024 సం.లో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులకు తెలియజేశారన్నారు. ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి పనులు మొదలుకాలేదని, ఆ నిధి ప్రభుత్వం నుండి ఎవరికీ అందింది, అస్సలు ఆదాయం ఉందో లేదో తెలియపరచాలని డిమాండ్ చేశారు. కమిటీ వారు విద్యార్థులకు వివరణ ఇవ్వాలన్నారు. విచారణలో తప్పులు ఉన్న యెడల కమిటీ సభ్యులపై తగు చర్యలు తీసుకుని, కమిటీని రద్దు చేసి నూతన కమిటీ ఎన్నుకొని,ఆ కమిటీలో పూర్వ విద్యార్థుల తల్లి తండ్రులకు అవకాశం కల్పించాలన్నారు. జిల్లా ఏఐఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ సతీష్, జాయింట్ సెక్రటరీ సందీప్ పాల్గొన్నారు.

సమగ్ర నివేదిక అందజేయాలి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపధ్యంలో జిల్లాలోని 38 ప్రాధాన్యత శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు, ఆయా శాఖల కార్యకలాపాల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికలను అనుసరించి నివేదికలు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లా అధికారులకి జిల్లా కలెక్టర్ సూచనలను జారీ చేయడం జరిగింది. కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించి రాష్ట్ర జిల్లా స్థాయిలో నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికల ఆధారంగా సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలన్నారు. మంగళవారం సమీక్ష చేసే సమయానికి అందజేయాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించే కలెక్టర్ల సమావేశంలో విశ్లేషించే అంశాల ఆధారంగా జిల్లా శాఖల అధికారులకు నిర్దేశం చిన సంక్షేమ అభివృద్ధి పథకాలు సంబంధించి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ టి సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గెయిల్)ఎం రాజా రమేష్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం, వాటిపై దృష్టి పెట్టడం, సహేతుకమైన ఆమోదయోగ్యం కలిగిన విధానంలో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరై ప్రజల నుంచి అర్జీలను వ్యక్తిగతంగా స్వీకరించాలన్నారు. ద్వితీయ శ్రేణి అధికారులను, సిబ్బందిని పంపి అర్జీలను స్వీకరించడం వాటిపై సరైన అవగాహన లేకుండా పరిష్కారం చేసినట్లు పేర్కొనడంపై వలన, ఒకే అర్జిపై పలుమార్లు అదే అధికారి వద్దకు వస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అర్జిదారుడు తరపున ఇచ్చే ఫిర్యాదులో వాస్తవ వివరాలు అధికారి నిర్ధారణ చేసుకుని, మాత్రమే పరిష్కారం చూపే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కంప్యూటర్ ఆపరేటర్, గుమాస్తా

స్థాయిలో పరిశీలన చేసి టేబుల్ వర్క్ చర్యలు ఉపేక్షించడం జరగదన్నారు. క్షేత్ర స్థాయిలో క్రాస్ చెక్ చేసుకుని మాత్రమే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. ఇకపై ఖచ్చితంగా ఆయా శాఖలకు చెందిన అర్జీలు పరిష్కారం చేసి, వాటిపై ప్రజలతో మాట్లాడి సంతృప్తి స్థాయి తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. రీ సర్వే, భూ సర్వే కొలతలు, రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు చేయడం కోసం అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈరోజు నిర్వహించిన పీజీఆర్ఎస్ లో 181 అర్జీలు రావడం జరిగిందన్నారు. వాటిలో రెవెన్యూ 104 , పోలీసు 26 , పంచాయితీ రాజ్ 23 , ఇతర శాఖలు 28 అర్జీలను సేకరించామన్నారు.

సిద్ధార్ధ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అలమూరు : విజయవాడ శ్రీ సరళ దేవి కళ్యాణమండపంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే టైక్వాండో కుంగ్ ఫూ పోటీలలో అలమూరు శ్రీ సిద్ధార్థ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు మార్షల్ ఆర్ట్ గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు తెలిపారు. వివరాలు ప్రకారం టైక్వాండోలో ప్రతిభ బ్రౌన్ బెల్ట్ కటాస్ (ఏ) విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్ గోల్డ్ మెడల్, బ్లూ బెల్ట్ విభాగంలో జి షణ్ముఖ గోల్డ్ మెడల్ సాధించగా, ఎల్లో బెల్ట్ (బి) విభాగంలో బండి డైవిక్ ఆశీష్ గోల్డ్ మెడల్, బ్రౌన్ బెల్ట్ (బి) విభాగంలో కొత్తూరు సెంటర్ ప్రభుత్వ హైస్కూల్‌కి చెందిన విద్యార్థి బుంగ అశ్విన్ గోల్డ్ మెడల్, ఎల్లో బెల్ట్ (బి)విభాగంలో జి సత్య మోహన్ మణికంఠ సిల్వర్ మెడల్ సాధించారన్నారు. ఈ మేరకు వీరిని శ్రీ సిద్ధార్థ హైస్కూల్ అధినేత కె మల్లారావు, ప్రిన్సిపాల్ ఏ ఇందిరా నిర్మల, కోచ్ టి వెంకటలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, కిక్ బాక్సింగ్ కోచ్ టి లక్ష్మీ, సందీప్, కిరణ్, తదితరులు విద్యార్థులను అభినందించారు.

వైద్యమిత్రాల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడలో స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద శాంతియుతంగా వైద్యమిత్రాల సమస్యలు పరిష్కరించాలని నిరసన చేయడం జరిగింది. ఈ నిరసనలో ముఖ్య అతిథిగా వల్లూరి బంగారుశ్రీ, ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షులు వనచర్ల వీరభద్రరావు, AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రభుత్వాలు వైద్య సేవలో ప్రవేశపెట్టిన అన్ని పథకాలు ప్రజలకు చేరేందుకు కీలకపాత్ర వహిస్తున్న ఆరోగ్య మిత్రుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు 35 వేల రూపాయలు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్, మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రమాదాల్లో, అనారోగ్యాల్లో మృతి చెందిన మిత్రులకు రూ.15 లక్షలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని, సుమారు17 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారందరి సీనియారిటీని బట్టి సర్వీస్ స్కేల్ పెంచి జీతాలు మంజూరు చేయాలని, ఎన్టీఆర్

వైద్యమిత్రాలను తక్షణమే పర్మనెంట్ చేయాలని వారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మాకు మంచి జరుగుతుందని, మంచి ప్రభుత్వం వచ్చిందని మేము ఆశిస్తున్నామని వారు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్నిసంక్షేమ పథకాలు ఎన్టీఆర్ వైద్యమిత్రాలకు వర్తించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా మొహిద్దిన్, బీరుద. వీరబాబు, ఏ దుర్గాప్రసాద్, తులసీదేవి, కే సత్యవతి, యామిని కృష్ణ, అనిల్ కుమార్ తదితరులు జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉన్న వైద్య మిత్రాలు అందరూ పాల్గొన్నారు. వైద్య మిత్రులకు మద్దతుగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ రామయ్య, అనిల్ మద్దతు తెలియజేశారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టీసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034.
కార్పోరేట్ ఆఫీస్ : 12/ఏ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	లోన్ ఎక్కౌంట్ నెం. **HFLPRORJM000005007846** **1.కాతేటి వెంకటేశు అలియాస్ కాతేటి వెంకటేష్ 2. కాతేటి వెంకాయమ్మ, 3. కాతేటి సంధ్య**	29 జనవరి-2025	06-మార్చి-2025	06-మార్చి-2025 నాటికి **రూ.8,16,120.85/-** (ఎనిమిది లక్షల పదహారు వేల నూట ఇరవై రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, పిడింగొయ్య ఎస్ఆర్ఓ పరిధి, కొంతమూరు గ్రామ పంచాయతీ, కోలమూరు గ్రామం, డి.నం. 115-7-318, అసెస్‌మెంట్ నం.2394, ఆర్.ఎస్.నం.322-1, వద్ద 342 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న నివాసిత ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 68.88 చదరపు గజాల విస్తీర్ణపు భూమితో ఉన్న ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: 20 అ॥ల రోడ్డు, పడమర: పెదపూడి పాపాయమ్మ స్థలం 20 అ॥లు, ఉత్తరం: 31 అ॥లు, పేనుముత్సు రమణ ఇల్లు, దక్షిణం: 31 అ॥లు, యలమంచిలి రామకృష్ణ ఇల్లు.			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: తూర్పుగోదావరి, తేదీ: 18 మార్చి, 2025 **సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున**

ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ 'ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5' పోటీలు ఉత్సాహంగా ప్రారంభించినట్లు ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. మన రాష్ట్రం, తమిళనాడు రాష్ట్రం ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 13 టీమ్‌లు పాల్గొన్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న టీమ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ స్పిరిట్ లభిస్తుందని ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించడం నేర్చుకోవడం జరుగుతుందన్నారు. పోటీలలో ఏవరో ఒకరు విజేతగా నిలుస్తారు. అయితే పోటీలో పాల్గొనడమే గొప్ప అవకాశం అని ఇటువంటి చక్కటి పోటీలను ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహిస్తున్న ఆదిత్య యాజమాన్యానికి, మెకానికల్ విభాగం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మెకానికల్ విభాగం అధిపతి డా భీమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆదిత్య

నిర్వహిస్తున్న ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ సీజన్ -5 అని ఈ పోటీలలో పాల్గొన్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలలో బ్రేక్ టెస్ట్, ఇంజన్ టెస్ట్, డిజైన్ స్పీడ్ టెస్ట్ తదితర విభాగాలలో నిష్ణా తులైన న్యాయనిర్ణేతలు పరీక్షించి విజేతలను నిర్ణయిస్తారని విజేతలకు రూ.4 లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో డా సతీష్ రెడ్డి. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ యం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ రమాశ్రీ, రిజిస్టర్ డాక్టర్ జి సురేష్, వివిధ విభాగాల డీన్‌లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్‌డివి యస్ భీమేశ్వర రెడ్డి, కో ఆర్డినేటర్స్. కే నాగ సురేష్, అద్దూరి సీతారామమూర్తి, యం శంకర్ సాయి రామ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం :యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పోరేట్ ఆఫీస్ : 12/ఏ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం. **MHFLCONRJM000005005131 & MHFLPRORJM 000005005429 1. కొప్పుల రాముడు, 2. కొప్పుల లక్ష్మణ్ 3. కొప్పాల శ్రీకృష్ణ, 4. కొప్పాల నాగలక్ష్మి**	09 మే-2024	06-మే-2024 నాటికి **రూ.27,17,089.00/- & రూ.17,29,783.00/-**	12-మార్చి -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: తూర్పుగోదావరి జిల్లా, శ్రీ పిండి గొయ్యి సబ్‌రిజిస్ట్రార్ కిందకు వచ్చునది, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కాతేరు శివారు, వెంకటనగరం గ్రామ పంచాయతీ, కాతూరు గ్రామ ఆర్.ఎస్.నం.499 కిందకు వచ్చునది, మా మిగిలిన భూమి 175 చ.గ.లు మరియు దానిలో పాత డోర్ నెం. 1-51 మరియు కొత్త డోర్ నెం. 1-118 ప్రస్తుతం కొత్త డోర్ నెం. 121-1-118 ఆర్‌సీసీ పైకప్పు ఇల్లు మరియు ఏసీసీ పైకప్పు షెడ్ భవనం. ప్లాట్ కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు: పేపాకాయల గోవిందు 25అ॥లు-10-ఇంచ్ కాంపౌండ్ గోడ, దక్షిణం: 62 అ॥లు-యేరుబాది వెంకటరెడ్డి ఆస్తి, పడమర: 25అ॥లు-4-ఇంచ్ పంచాయతీ రోడ్డు, ఉత్తరం: 61అ॥లు- యెరుబాది సూర్యారావు కాంపౌండ్ గోడ. పై సరిహద్దుల పరిధిలో 175 చదరపు గజాలు (లేదా 146.31 చదరపు మీటర్లు) విస్తీర్ణమందు ఆర్‌సిసి పైకప్పుతో మరియు ఏసీసీ పైకప్పు షెడ్‌తో ఉన్న భవనం. ఇందులో ని కలప, తలుపులు, కిటికీలు మరియు టాయిలెట్స్ వంటి మీకు చెందినవి.			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 18 మార్చి, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

పీజీఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి లో న్యాయం చేయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం లో నిర్వహించిన 'పి జి ఆర్ ఎస్ - మీ కోసం' వేదికలో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ 'పిజిఆర్ ఎస్ - మీకోసం' ద్వారా ప్రజల నుంచి ఈరోజు ఐదు అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించడం, నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవడం ముఖ్యం అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : సోమవారం ఉదయం పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు స్థానిక లాలా చెరువు మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్‌లో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి.. తరగతి పరీక్షల కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించడం వివరాలు తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకి తగిన తాగునీటి సరఫరా విధానం, పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాట్లపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్‌కి అవకాసం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్య అధికారి కె వాసుదేవ రావు ఉన్నారు. స్థానిక దానవాయిపేట మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అక్కడి ఏర్పాట్ల పై అధికారులకి సూచనలను చెయ్యడం జరిగింది.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిచిన పి జి ఆర్ ఎస్ - మీ కోసం లో ప్రజల నుంచి 32 అర్జీలను స్వీకరించడం జరిగిందని మునిసిపల్ అదనపు కమిషనర్ పీవి రామలింగేశ్వరరావు తెలిపారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తరపున మునిసిపల్ అదనపు కమిషనర్ పీవి రామలింగేశ్వరరావు , ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏడిసి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారిశుధ్య నిర్వహణా, మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకటరమణ, ఎస్.ఈ ఎం సిహెచ్ కోటేశ్వరరావు, సిటీ ప్లానర్ జి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

వెదురు ఉపయోగాల ఆవశ్యకత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : వెదురుని పురాతన పద్ధతిలో ఉపయోగించే దశ నుండి ఆధునిక కాలంకు అనుగుణంగా నూతనంగా అభివృద్ధి అయ్యే వివిధ ఉత్పత్తుల ఆవిష్కరణ దిశగా రైతులు , వ్యాపారులు నైపుణ్యం పెంచుకోవలసిన ఆవశ్యకత ఉందని చీఫ్ కన్సర్వేటరీ ఆఫ్ ఫారెస్ట్ - బిఎన్ఎన్ మూర్తి అన్నారు. సోమవారం లాలాచెరువు అటవీశాఖ కార్యాలయంలో వెదురుసాగు విస్తీర్ణం పెంచడం పై ఔత్సాహిక రైతులు, ట్రేడర్స్ లతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎన్ ఎన్ మూర్తి మాట్లాడుతూ, వెదురు యొక్క ప్రాధా న్యతను ప్రతి ఒక్కరు అవగాహన పరుచుకుని వెదురు పంటను పెంచే విధంగా తయార వ్వాలని పిలుపునిచ్చారు. వెదురు బద్దలతో తయారు చేసే ఉత్పత్తుల ఆవిష్కరణ దిశగా రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. అకాడమీ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ వెదురు ఒక చెట్టు జాతి క్రింద పరిగణించడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడేవారని , అటవీ చట్టాన్ని సవరణ చేసి వెదురు చెట్టు జాతులు నుండి గడ్డి జాతి గా కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ బాంబో మిషన్ ను ఏర్పాటు చేసి, రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా బాంబో మిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్, రవీంద్ర ధామ, ఆర్. శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి, డి.సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఏలూరు అశోక్ నగర్ లోని కెపిడిటి పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ పరీక్షా కేంద్రంలో 192 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సివుండగా 100 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారన్నారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్షకు 25,179 మంది విద్యార్థులకు, 23,064 మంది (91.60 %) శాతం విద్యార్థులు హాజరు కాగా 2,115 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర వసతులను, వైద్య శిబిరాన్ని పరిశీలించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన పదోతరగతి తెలుగు పరీక్షలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల తనిఖీలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్లు54 పరీక్షా కేంద్రాలను, డిస్ట్రిక్ట్ లెవెల్ అబ్జర్వర్ 9 పరీక్షా కేంద్రములు, డిఇఓ 6 పరీక్షా కేంద్రములు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ 4 పరీక్షా కేంద్రములను తనిఖీ చేసినట్లు ఆమె తెలిపారు.

ఎమ్‌సీపీసీ విధానంపై శిక్షణ : గంధం సునీత

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు వారి సూచనలతో మధ్యవర్తిత్వం రాజీ నేపథ్యంలో ఎమ్ సిపిసి విధానంపై జ్యుడీషియల్ అధికారులకు, అడ్వకేట్లకు అవగాహనాతో కూడిన శిక్షణ అందించడం జరుగుతోందని తద్వారా సత్వర న్యాయం జరగడమే సాధ్యం అవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక జిల్లా కోర్టు నందు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశ మందిరంలో సుప్రీం కోర్టు ఆదేశాలు మేరకు మధ్యవర్తిత్వం మరియు రాజీ ప్రాజెక్ట్ కమిటీ (MCPC) ఆధ్వర్యంలో జిల్లాలోని 36 మంది న్యాయ వాదులకు ' మధ్యవర్తిత్వం యొక్క కాన్సెప్ట్ అండ్ టెక్నిక్‌లు'పై 48 గంటలు ఐదు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమానికి జిల్లా జడ్జి శ్రీమతి గంధం సునీత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎమ్ సి పి సి ఇద్దరు మాస్టర్ ట్రైనర్ అధ్వర్యంలో అవగాహనా శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంధం సునీత మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎంసిపిసి కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టు వారి సూచనలతో మధ్యవర్తిత్వం, రాజీ మార్గం అనే అంశం పై జ్యుడీషియల్ అధికారులకు, అడ్వకేట్లకు అవగాహనా తో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 17 నుంచి 21 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిలకి, ఇతర న్యాయమూర్తులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందనీ తెలిపారు. ఇందులో ఎన్నో అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇందులో మధ్యవర్తిత్వం కు సూచించిన కేసులకు సంబంధించి కేసు పరిష్కారం అయ్యే విధంగా శిక్షణ పొందిన జ్యుడీషియల్ అధికారులకు, అడ్వకేట్లను నామినేట్ చేయటం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి(ఇన్చార్జి) ఎస్.కె. జానీ భాషా , ఇద్దరు సీనియర్ మాస్టర్ ట్రైనర్ (తమిళ నాడు) శ్రీమతి ఆర్. విజయ కమల గారు శ్రీమతి ఆర్. రత్నతారా , ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కు చెందిన 36 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : కలెక్టర్

విశాలాంధ్ర- ఏలూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అర్జీలు రీ ఓపెన్ లేకుండా పరిష్కార చర్యలు ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ కార్యాలయం గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు,ఆర్డీవో అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ లతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులనుంచి అర్జీలు స్వీకరించి వారితో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయి లో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 318 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో పి-4 సర్వే, ఎంఎస్ఎంఏ సర్వే నూరు శాతం పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వడంలో సమన్వయలోపం : ప్రజా సంఘాలు

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పాడా కార్యాలయంలో పాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి ఆధ్వర్యంలో సోమవారం మొట్టమెదటిసారిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం చేబట్టడం జరిగింది. ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం చేపట్టడం అధికారులు సమన్వలోపమని ప్రజా సంఘాల నాయకులు, ఏఐటీయూసీ, సిఐటియు కార్మిక నాయకులు సాకా రామకృష్ణ, కుంచె చిన్న పిడిని ప్రశ్నించారు. పిడి ఇకముందు ఇలాంటి తప్పిదాలు జరగవు అని హామీ ఇవ్వడంతో సమ్మతించిన నాయకులు కార్యాలయం ఎదుట మీడియాతో మాట్లాడుతూ ఎటువంటి సమాచారం ప్రజలకు ఇవ్వకుండా కార్యక్రమం ఏర్పాటు చేయడం ఒక ఎత్తు అయితే అధికారులకు ప్రజలకు అసౌకర్యంగా ఇరుకగదిలో ఏర్పటు చేసారన్నారు. జనసేన నాయకులు ఫిర్యాదులు చేసే ప్రజలకు అడ్డుగా మారి అధికారులు కంటే ముందే జనసేన నాయకులు సమాధానం చెప్పడంపై అసహనం వ్యక్తంచేశారు. పెన్షన్లు దరఖాస్తు గురించి అడిగితే సైట్ ఓపెన్ అవ్వటం లేదంటున్నారని 9 నెలల్లో కొత్త పెన్షన్ దారులకు దరఖాస్తుల గురించి ఎదురు చూస్తున్న సైట్ ఓపెన్ అవ్వట్లేదని వంకలు చెప్పడం మంచి పద్ధతి కాదని పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఇతర సమస్యలకి సైటు తక్షణమే ఓపెన్ చేయించి దరఖాస్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి సుబ్బారావు, బల్లిపాటి శ్రీను, నక్కలోవ పాల్గొన్నారు

నిరుద్యోగ భృతి ఇవ్వండి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ కలెక్టరేట్ అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా రూ.3000 లు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. అనంతరం కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు రాకముందు నిరుద్యోగులకు అండగా ఉంటామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, లేకుంటే రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తవుతున్న ఆ ఊసే లేదని ఉద్యోగాలు ఇవ్వలేదు కనీసం నిరుద్యోగ భృతి ఇవ్వాలని అన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ సంవత్సరానికి రూ.15వేలు ఇస్తామని అన్నారు. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. పదవ తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఆ డబ్బులు రూ.15000లు ఎప్పుడు ఇస్తారని డిమాండ్ చేశారు. వెంటనే తల్లికి వందనం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎం వీరబాబు, గోనెల నాగభూషణం, బోండా మైకేల్, పి ప్రసాద్, నాని సూరంపూడి తదితరులు పాల్గొన్నారు.